


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 4-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8


## అక్రమంగా పటిక తరలింపు

**100కిలోలు స్వాధీనం**

**- ఒకరు అదుపులో..**

**పరారీలో ఉన్న మరో నిందితుడిపై కేసు నమోదు**

**గరిడేపల్లి,జూలై 3 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గడ్డిపల్లిలో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో 100 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకుని,మరొకరిపై కేసు నమోదు చేసినట్లు అధికారు లు తెలిపారు.ఎక్సైజ్ అధికారుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుంచి పటిక సరఫరా జరుగుతోందన్న సమాచారంతో మఠంపల్లి మండలం కొత్తతండాలో గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో సాయంత్రం నంబర్ ప్లేట్ లేని మారుతి ఇగ్నిస్ కారు తనిఖీలు తప్పించుకుని వేగంగా వెళ్లిపోయింది .

మిగతా 5లో...



# ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులు

**- నిరుపేదలకు ప్రపంచస్థాయి విద్యే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**గరిడేపల్లి,జూలై 3(ప్రజా జ్యోతి):** ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులు,నిరుపేద విద్యార్థులకు ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల,ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గరిడేపల్లి మండలంలో శుక్రవారం రూ.12.74 కోట్లతో నిర్మించిన ఐదు బీటీ రోడ్లను ప్రజలకు అంకితం చేసిన ఆయన, అనంతరం గడ్డిపల్లి శివారులో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ కే. నరసింహతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రతి గ్రామానికి నాణ్యమైన తారు రహదారులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లను ప్రజలు సంరక్షించాలని,ట్రాక్టర్లకు ఫుల్ వీల్స్, ఆఫ్ వీల్స్ ఉపయోగించకుండా సహకరించాలని కోరారు.ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మిగతా 2లో...



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను

## ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

5 లో..

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..

**ఎండిపోతున్న వరి నార్లు"**

- **63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్**
- **ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు.. వెంటనే మార్చాలని విజ్ఞప్తి**

**గరిడేపల్లి,జూలై 3(ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతుల వరి నార్లు ఎండిపోతున్నాయని,వెంటనే 63 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్టకొమ్ము తండా డిస్ట్రిబ్యూషన్ పరిధిలోని కొత్తూరు (దుబ్బలు) గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా మారింది.గ్రామంలో ఉన్న 3ఐ10 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ అధిక లోడ్‌ను



మిగతా 2లో...

## ఉచిత పత్తి విత్తనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చింతలపాలెం, జూలై 3 (ప్రజా జ్యోతి):**

అధిక సాంద్రత (హై డెన్సిటీ), క్లోజర్ స్పేసింగ్ విధానంలో పత్తి సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం ఉచితంగా పత్తి విత్తనాలను అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సాంద్రత పద్ధతిలో సాలుకు నుంచి సాలుకు మధ్య 90 సెంటీమీటర్లు, మొక్క నుంచి మొక్క మధ్య 15 సెంటీమీటర్ల దూరంలో విత్తనాలు నాటాలని సూచించారు. అలాగే క్లోజర్ స్పేసింగ్ విధానంలో సాలుకు నుంచి సాలుకు మధ్య 90 సెంటీమీటర్లు, మొక్క నుంచి మొక్క మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల ఎకరానికి మొక్కల సంఖ్య మూడు రెట్లు పెరగడంతో పాటు దిగుబడి 40 నుంచి 50 శాతం వరకు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. కూలీల ఖర్చు తగ్గడం, తక్కువ కాలంలో పంట పూర్తవడం, వర్షాధార భూములకు అనుకూలంగా ఉండటం, యాంత్రిక కోతకు వీలు కలగడం, కలుపు మొక్కలు తగ్గడం, రెండో పంట వేసుకునే అవకాశం ఉండడం, నీటి వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. ఆసక్తి గల రైతులు తమ పొలం పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి ఉచిత విత్తనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి శశాంక్ కోరారు.

## తుంగతుర్తి కాంగ్రెస్ కు కొత్త సారథి
# మండల అధ్యక్షుడిగా రేగటి రవి

**అందరినీ కలుపుకొని ముందుకు సాగాలి...ఎమ్మెల్యే దిశానిర్దేశం**

**సీనియర్ల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తా.. రేగటి రవి**



**తుంగతుర్తి, జులై 3, (ప్రజా జ్యోతి):**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మండల పరిధిలోని బండ రామారం గ్రామానికి చెందిన రేగటి రవి కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామెల్ ను హైదరాబాదులోని నివాసంలో మర్యాదపూర్వకంగా స్థానిక నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మండలంలో అందరినీ కలుపుకొని పోతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా ప్రతి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం రేగటి రవి మాట్లాడుతూ.... తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ ఆశీస్సులతో తనను మండల అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధిష్టానానికి, అందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎమ్మెల్యే అప్పగించిన పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. సీనియర్ నాయకులను గౌరవిస్తూ, యువతకు ప్రాధాన్యతనిస్తూ, అంతర్గత విభేదాలకు తావు లేకుండా అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి మార్గ నిర్దేశకుడిగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేగటి రవి కి ఉమ్మడి నల్లగొండ డిసిసిబి డైరెక్టర్,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపాక రామచంద్రు, పొన్నాల సృజన్ కుమార్, దాసరి శ్రీను, సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్, ఆకారపు ఎల్లయ్య,వివిధ గ్రామాల సర్పంచులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వయం ఉపాధితో యువత ఉన్నతంగా ఎదగాలి- దూదిపాల వేణుధర్ రెడ్డి



**కొండమల్లెపల్లి, జూలై 3(ప్రజాజ్యోతి):** కొండమల్లెపల్లి మండలంలోని నూతనంగా ఏర్పడిన చింతకుంట్ల గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ ఇంటర్‌నెట్ ఁ జిరాక్స్ సెంటర్ను పాక్స్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు దూదిపాల వేణుధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ, యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో యువత కొత్త వ్యాపారాలను ప్రారంభించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దాసరి శ్రీనివాస్ చేపట్టిన ఈ నూతన వ్యాపారానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి, చింతకుంట్ల సర్పంచ్ కావటి వెంకటేష్, మాజీ సర్పంచ్ శవ్వ వెంకటయ్య, చిన్న అడిశర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఉప సర్పంచ్ గడ్డం రవి, వార్డు సభ్యుడు కలగోని రమేష్, పెండ్లిపాకల సర్పంచ్ బచ్చనమోని శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ, పంది హరికృష్ణ, శవ్వ మదార్, ఎదుళ్ల ఎల్లయ్య, పంది నాగేష్, పంది అఖిల్, దాసరి శంకరయ్య, దాసరి కేశవులు, దాసరి కొండలు, దాసరి ఏడుకొండలు, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన సంస్థ నిర్వాహకుడు దాసరి శ్రీనివాస్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. ఎండిపోతున్న వరి నార్లు"

**- 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్**

**- ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు.. వెంటనే మార్చాలని విజ్ఞప్తి**



**గరిడేపల్లి,జూలై 3(ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతుల వరి నార్లు ఎండిపోతున్నాయని,వెంటనే 63 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్టకొమ్ము తండా డిస్ట్రిబ్యూషన్ పరిధిలోని కొత్తూరు (దుబ్బలు) గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలో ఉన్న 3ఐ10 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ అధిక లోడ్‌ను తట్టుకోలేక పనిచేయకపోవడం తో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో సాగులో ఉన్న వరి నార్లకు నీరు అందక ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై రైతులు 2025 మే 17న సంబంధిత ఏఈకి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసి,ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, గ్రామంలో వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని కోరినట్లు తెలిపారు. అయితే నెలలు గడిచినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటిపారుదల పూర్తిగా నిలిచిపోయి వరి నార్లు ఎండి పోతు న్నా య ని, ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర పంట నష్టం తప్పదని రైతులు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ఉన్న పాత,వంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని,ప్రాణ,ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో పాటు ప్రమాదకర విద్యుత్ స్తంభాలను మార్చి రైతుల పంటలను,గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. స్థానిక రైతులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి,దొంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దొంతిరెడ్డి నాగిరెడ్డి,పోరెడ్డి శ్వేత, దొంతిరెడ్డి లక్ష్మమ్మ నిరసన వ్యక్తం చేశారు.

## ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులు

**- నిరుపేదలకు ప్రపంచస్థాయి విద్యే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**గరిడేపల్లి,జూలై 3(ప్రజా జ్యోతి):** ప్రతి గ్రామానికి నాణ్యమైన రహదారులు,నిరుపేద విద్యార్థులకు ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల,ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలంలో శుక్రవారం రూ. 12.74 కోట్లతో నిర్మించిన ఐదు బీటీ రోడ్లను ప్రజలకు అంకితం చేసిన ఆయన, అనంతరం గడ్డిపల్లి శివారులో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ కే. నరసింహతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రతి గ్రామానికి నాణ్యమైన తారు రహదారులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. కొత్తగా నిర్మించిన రోడ్లను ప్రజలు సంరక్షించాలని,ట్రాక్టర్లకు ఫుల్ వీల్స్, ఆఫ్ వీల్స్ ఉపయోగించకుండా సహకరించాలని కోరారు. ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ పంటల సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గడ్డిపల్లిలో రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించిన మంత్రి, 2,500 మంది నిరుపేద విద్యార్థులకు పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం,బోర్డింగ్ సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించేలా ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మే నెలాఖరులోగా నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ విద్యాసంస్థ హుజూర్‌నగర్ నియోజకవర్గ విద్యారంగంలో మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు,గరిడేపల్లి ఇన్చార్జ్ తాసిల్దార్ ఎన్ స్రవంతి,సీఐ చరమందరాజు,ఎస్సై శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పైడిమరి రంగనాథ్,మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,కల్మలచెరువు, గానుగుబండల సర్పంచులు బచ్చల కూరి శ్రీను,కడియాల పద్మ అప్పయ్య, ఆరే కృష్ణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి,వివిధ శాఖల అధికారులతో పాటు మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీప్రజాప్రతినిధులు,ప్రస్తుతసర్పంచులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేకూరి హనుమంతరావుని పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



నిడమానూరు,జూలై 3(ప్రజాజ్యోతి):
మండలంలోని శాఖాపురంగ్రామానికి చెందిన నిడమానూరు మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావుని శుక్రవారం ఆయన నివాసంలో నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా హనుమంతరావుని కలిసి పరామర్శించి ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన పాటు మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ.రమేష్,న్యాయవాది ఉన్నం చిన్న వీరయ్య,నాయకులు బొల్లం సైదులు యాదవ్ పాల్గొన్నారు.

## సేవా భావంతోనే సమాజ వికాసం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



హాలియా,జులై3(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని కొసలమర్రి వెంకటాద్రిపాలెం ప్రాథమిక పాఠశాలల్లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ షూస్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధన ప్రకారం ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.దేశం పట్ల భక్తి, సమాజం పట్ల కృతజ్ఞతా భావంతో మెలగాలని తమకు తోచిన రీతిలో సమాజ శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడమే వివేకానందునికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఆయన ఆశయాల స్ఫూర్తితోనే తాము ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు గుర్రం ప్రభాకర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యా భాను,డాక్టర్ తరిష్,నోముల నరేష్,శ్రీకాంత్,చింటూ,యశ్వంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు

చింతపల్లి జులై 03(ప్రజాజ్యోతి):
దేవరకొండ ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.చింతపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నేతల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలునాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన వేడుకల్లో భాగంగా మోదుగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి,ఎరుకల వెంకటయ్య గౌడ్ ఎమ్మెల్యే బాలునాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయకు శాలువ కప్పి సన్మానించారు.చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే బాలునాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# గుడిసెల్లేని హాలియాగా మార్చడమే లక్ష్యం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా పిడి రాజ్ కుమార్

హాలియా,జూలై3(ప్రజా జ్యోతి) :
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు... ఖాళీ స్థలం ఉండి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రాధాన్యతా ప్రాతిపదికన శాశ్వత గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం పథకాన్ని వేగవంతం చేసిందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం జిల్లా హౌసింగ్ పిడి రాజకుమార్ హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తో. ఆ కలిసి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. గుడిసెల్లో నివసిస్తున్న ప్రజల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ప్రత్యేక సర్వే నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూరాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవల్లి రంజిత్,హౌసింగ్ ఏఈ,అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామిఆలయంలో వైభవంగా అభిషేకం

-భక్తులతో కిటకిటలాడిన స్వామివారి సన్నిధి

నార్కట్ పల్లి, జూలై 3 ( ప్రజా జ్యోతి):
మండలం లోని షా పల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహ చార్యులు ఆధ్వర్యంలోవేదమంత్రాల నడుమ పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు.ప్రాతఃకాలం నుండే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారి అభిషేకాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, మహా



హారతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులుమాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రత్యేక రోజుస్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహిస్తాం. భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి అని ఆయన అన్నారు.

# పులిచింతలలో ప్రారంభమైన విద్యుత్ ఉత్పాదన

చింతలపాలెం, జూలై 3 (ప్రజా జ్యోతి):
పులిచింతల ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జలవిద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పాదన ప్రారంభమైంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం ఒక యూనిట్ ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ కృష్ణా డెల్టా అవసరాల కోసం నీటిని విడుదల చేస్తుండటంతో విద్యుత్ ఉత్పాదనను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 1,600 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల నాటికి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 32.7952 టీఎంసీలు ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం




175 అడుగులు కాగా, ప్రస్తుతం 165.910 అడుగులకు చేరుకుంది. మొత్తం అవుట్‌ఫ్లో 2,000 క్యూసెక్కులుగా నమోదైంది.

# మఠంపల్లిలో ఎక్సైజ్ అధికారుల దాడులు 100 కిలోల పటిక స్వాధీనం

అక్రమ పటిక రవాణాపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం ఒకరు అరెస్ట్, మరో నిందితుడు పరారీ



మఠంపల్లి జూలై 3 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో అక్రమంగా పటిక రవాణా చేస్తున్న వారిపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఎక్సైంజ్ ఎస్ఐ జగన్మోహన్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం నంబర్ ప్లేట్ లేని కారులో తరలిస్తున్న 100 కిలోల పటికను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయగా,మరో వ్యక్తి పరారైనట్లు అధికారులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న కారు, పటికను ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు.పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.జిల్లాలో అక్రమ పటిక రవాణా,నిల్వ, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని,చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

# చిట్యాల ఎంపీడీవోగా జిల్లా పాండు బాధ్యతలు

**ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి**

**చిట్యాల ఎంపీడీవో జెల్ల పాండు**

**చిట్యాల జులై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా చిట్యాల మండల అభివృద్ధి అధికారిగా జెల్ల పాండు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయనను చిట్యాల మండలానికి బదిలీ చేయగా, నూతన ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కార్యాలయ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, మండల అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామపంచాయతీల పరిపాలనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జె. పాండు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యత ఇస్తామని



పేర్కొన్నారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# ఆర్థిక సంఘం నిధులపై సమగ్ర విచారణ జరపాలి

**-ఎంపీడీఓకు ఫిర్యాదు...రికార్డులు బహిర్గతం చేయాలని డిమాండ్**

**మర్రిగూడ, జూలై 03(ప్రజా జ్యోతి ):** మర్రిగూడ మండల పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద చేపట్టిన పనులు, వెచ్చించిన నిధుల వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కోరుతూ, మర్రిగూడ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ని తుప్పరి రఘు గురువారం రాతపూర్వక ఫిర్యాదు సమర్పించారు.

**ఆర్టీఐ ద్వారా రికార్డుల సమాచారం కోసం దరఖాస్తు:**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం 01 ఏప్రిల్ 2024 నుండి 31 డిసెంబర్ 2025 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద జరిగిన ప్రతి పనికి సంబంధించిన రికార్డులను వెల్లడించాలని సమాచార హక్కు చట్టం ద్వారా ఆయన కోరారు. ఇందులో భాగంగా ఈ క్రింది కీలకమైన డాక్యుమెంట్ల యొక్క ధృవీకరించిన ప్రతులను ఇవ్వాలని డిమాండ్ చేశారు:గ్రామ సభ ఆమోదం తెలిపిన పంచాయతీ తీర్మానాలు,అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ అనుమతులు, అంచనాలు, వర్క్ అడర్లు ,క్షేత్ర స్థాయి కొలతలు నమోదు చేసిన ఎంబి రికార్డులు, ఓచర్లు, బిల్లుల పనులు పూర్తయినట్లు ధృవీకరణ పత్రాలు,కాంట్రాక్టర్ల పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, లెడ్జర్లు, నోట్ ఫైళ్లు క్షేత్ర స్థాయిలో ఈ పనులను తనిఖీ చేసి నాణ్యతను నిర్ధారించాలని, ప్రజాధనం సక్రమంగా ఖర్చు అయిందో లేదో తేల్చాలని విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండటం అత్యవసరమని ఫిర్యాదుదారు అభిప్రాయపడ్డారు. జిల్లా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలిఇది ప్రజాధనానికి సంబంధించిన వ్యవహారం కావడంతో నల్గొండ జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని సామాజిక కార్యకర్త, ఫిర్యాదుదారు తుప్పరి రఘు కోరారు.జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈఓ, డీపీఓ ల ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల బృందాన్ని నియమించి, మర్రిగూడ మండల 15వ ఆర్థిక సంఘం



రికార్డులపై లోతైన విచారణ జరిపించాలి. గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో ఈ లెక్కలను బహిరంగపరచాలి.

**రికవరీతో పాటు క్రిమినల్ చర్యలు చేపట్టాలి:**

విచారణలో నిబంధనల ఉల్లంఘనలు, నిధుల దుర్వినియోగం, నాణ్యతా లోపాలు ఏమైనా వెలుగులోకి వస్తే, బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన శాఖాపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు తేలితే, ఆ మొత్తాన్ని సంబంధిత వ్యక్తుల నుండి రికవరీ చేయాలని స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాల అభివృద్ధికి ఎంతో కీలకమైనవని, దీనిపై ప్రజల్లో పూర్తి నమ్మకం కలిగించేందుకు అధికార యంత్రాంగం చొరవ చూపాలని సామాజిక కార్యకర్తలు సైతం కోరుతున్నారు. ఈ ఫిర్యాదుపై సకాలంలో స్పందించి, విచారణ పూర్తి చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇది ఎవరిపైనా చేస్తున్న వ్యక్తిగత ఆరోపణ కాదని, వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు, ప్రజాధనాన్ని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని తుప్పరి రఘు స్పష్టం చేశారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఐ ఉక్కుపాదం

**కొండమల్లేపల్లి, జూలై 3(ప్రజాజ్యోతి):** మల్లేపల్లి బస్ స్టాండ్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తి మత్తులో ఉన్నాడనే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి గంజాయి అక్రమ రవాణాను అడ్డుకున్నారు. ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పీసీ భాస్కర్, పీసీ శేఖర్ రెడ్డి మరియు పంచులతో కలిసి తనిఖీలు నిర్వహించగా, పాల్వాయి గ్రామానికి చెందిన ఎం.డి. అబ్బాస్ (21), తండ్రి ముజీబ్ వద్ద ఉన్న బ్యాగులో 10 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.ప్రాథమిక విచారణలో నిందితుడు ఈ గంజాయిని మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి తీసుకొస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని



రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదక ద్రవ్యాల విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, ఉపాధి, క్రీడలు వంటి సానుకూల మార్గాలను ఎంచుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డీపీఓ



**చింతపల్లి జులై 03(ప్రజాజ్యోతి):** దేవరకొండ ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వేడుకల్లోని భాగంగా నల్గొండ జిల్లా పంచాయతీ రాజ్ అధికారి(డీపీఓ) శంకర్ నాయక్, డిండి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే బాలునాయక్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువతో సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా తూముల సురేష్ రావు



**పెన్ పహాడ్, జూలై 3 (ప్రజా జ్యోతి):** పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తూముల సురేష్ రావు మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సురేష్ అన్న ఫోటోలు, స్టేటస్‌లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.గత 15 సంవత్సరాలుగా పార్టీపై అపారమైన నమ్మకం ఉంచి, అంకితమైన సేవతో కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలిచిన సురేష్ రావు నాయకత్వం మరోసారి కొనసాగుతుండటం విశేషం. "నమ్మకం ఒక్కటే సాధనం... అంకితం ఒక్కటే ఆయుధం... ప్రజా సేవ ఒక్కటే లక్ష్యం" అనే నినాదంతో సాగిన ఆయన 15 ఏళ్ల ప్రయాణానికి ఈ ఏకగ్రీవ ఎన్నిక అద్దం పడుతోంది.కార్యకర్తలందరినీ ఒక కుటుంబంలా కలుపుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు. ఆయన సేవా స్ఫూర్తికి, కార్యకర్తల నమ్మకానికి, ప్రజల ప్రేమకు ఈ విజయం ఒక నిదర్శనం. ఈ ఎన్నిక మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, నాయకుడికి కొండంత ప్రేరణను ఇచ్చింది. ప్రజల సేవలో మరింత ఉత్సాహంగా, బలంగా ముందుకు సాగుతామని, సమర్పణ భావంతో సురేష్ అన్న వెంట నడుస్తామని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రకటించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

**నిడమానూరు ,జూలై03(ప్రజాజ్యోతి):** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శుక్రవారం మండలంలోని బొక్కమంతులపాడు,ముప్పారం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ.98వేల చెక్కులను నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నేత విజయ్, సర్పంచ్ రోజాకృష్ణ, వెంకటరమణ, శివమారయ్య , తదితరులు, పాల్గొన్నారు.



# మీ-సేవ కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేయవద్దు

**-ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే సేవలు అందించాలి**

**-జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ జులై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మీ-సేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన యూజర్ చార్జీలకే సేవలు అందించాలని, ప్రజల నుండి ఎట్టి పరిస్థితుల్లో అధిక చార్జీలు వసూలు చేయవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మీ-సేవ కేంద్రాల ఆపరేటర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మీ-సేవ కేంద్రాల యజమానులు, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. మీ-సేవ ద్వారా అందించే సేవలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల రేట్లు వెంటనే అమల్లోకి వచ్చాయని తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నిర్ణయించిన రేట్ల కంటే అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే చార్జీలు తీసుకోవాలని, అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక వ్యక్తికి సంబంధించిన పత్రాల స్థానంలో మరొకరి పత్రాలను నమోదు చేయడం వంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మీ సేవలో డాక్యుమెంట్ల కోసం దరఖాస్తు చేసేటప్పుడు వివరాలను ఒకటికి రెండు, మూడు సార్లు పరిశీలించి సరైన సమాచారం నమోదు చేయాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థుల ప్రవేశాలు, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు మీ -సేవ అందించే సేవలను వినియోగించుకుంటారని, వారి నుండి ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు. మీ -సేవ కేంద్రాలు నిర్ణీత సమయపాలన పాటించాలని, ఏదైనా కారణంతో కేంద్రం ఎక్కువ సమయం ఉండవలసి వస్తే సంబంధిత తహసీల్దార్‌కు సమాచారం అందించి ప్రజలకు ముందుగానే తెలియజేయాలని చెప్పారు. మిర్యాలగూడ రోడ్డులోని టూ బీహెచ్‌కే కాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో కొత్త మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలను మీ సేవ కేంద్రాల ద్వారా సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవిన్యూ అధికారి దశరథ, మీసేవ జిల్లా అధికారి రాజశేఖర్, ఈడీఎం దుర్గారావు, ఏపీ డి శ్రవణ్ కుమార్, మీసేవ జిల్లా అధ్యక్షుడు రవి, మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొన్నారు.



# అక్రమంగా పటిక తరలింపు - 100కిలోలు స్వాధీనం

**- ఒకరు అదుపులో.. పరారీలో ఉన్న మరో నిందితుడిపై కేసు నమోదు**



**గరిడేపల్లి,జూలై 3 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గడ్డిపల్లిలో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో 100 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకుని,మరొకరిపై కేసు నమోదు చేసినట్లు అధికారు లు తెలిపారు. ఎక్సైజ్ అధికారుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రాంతం నుంచి పటిక సరఫరా జరుగుతోందన్న సమాచారంతో మఠంపల్లి మండలం కొత్తతండాలో గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో సాయంత్రం నంబర్ ప్లేట్ లేని మారుతి ఇగ్నిస్ కారు తనిఖీలు తప్పించుకుని వేగంగా వెళ్లిపోయిం ది .అనంతరం వాహనం గురించి ఆరా తీయగా,శుక్రవారం తెల్లవారు జామున సూర్యాపేట నుంచి తిరిగి వస్తున్నట్లు సమాచారం అందింది. గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి ప్రాంతంలో ఎక్సైజ్ ఎస్ఐ. జగనోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం నిఘా ఏర్పాటు చేసి వాహనాన్ని అదుపులోకి తీసుకుంది. కారును తనిఖీ చేయగా అందులో సుమారు 100 కిలోల పట్టిక లభ్యమైంది. వాహ నంలో ఉన్న పాలకీడు మండలం కోమటికుంట గ్రామానికి చెందిన షేక్ రియాజ్ ను విచారించగా, కొత్తతండాకు చెందిన బానోతు భాలాజీతో కలిసి గత నెల రోజులుగా పటిక వ్యాపారం చేస్తున్నట్లు వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. షేక్ రియాజ్ ను అదుపులోకి తీసుకుని పటికను సీజ్ చేయడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న బానోతు బాలాజీపై కూడా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ట్రైనీ ఎస్ఐ శ్రీనివాస్ తో పాటు ఎక్సైజ్ సిబ్బంది విద్యాసాగర్, గురవయ్య, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**నల్గొండ జులై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్య అందించి, వారిని ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఉదయాదిత్య భవన్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రతి అధికారి, ఉపాధ్యాయుడు స్పష్టమైన డ్యూటీ ప్లాన్‌తో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులను సులభంగా చేర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల చేరికల విషయంలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లల వివరాలను సేకరించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు ఆధార్ కార్డులు, జనన ధ్రువపత్రాలు, నివాస, కుల ధ్రువపత్రాలు అవసరమైన చోట తహసీల్దార్ల సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశాల్లో ఆధార్ నమోదు, ఇతర ధ్రువపత్రాల అంశాలపై అవగాహన కల్పించి వారి అభిప్రాయాలను తీసుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎస్ ప్రక్రియపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ నమోదు, యూనిఫాం, స్కావెంజర్ తదితర ప్రక్రియలను నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసిన తర్వాత విద్యార్థులను పాఠశాల వెలుపలికి పంపకుండా, వారి భద్రతకు ఉపాధ్యాయులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం 25 మంది విద్యార్థులు ఉండేలా ఎన్రోల్మెంట్ పెంచాలని ఆదేశించారు. ప్రతి ప్రీ-ప్రైమరీ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచేందుకు ఉపాధ్యాయులు చురుకుగా పనిచేయలన్నారు. చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే సమానమైన, నాణ్యమైన విద్య అందించి వారి ఆలోచనా సామర్థ్యం, పెరిగేలా చూడాలని అన్నారు. ప్రీ-ప్రైమరీ పాఠశాలలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, ఇన్‌స్టాగ్రామ్ తదితర మాధ్యమాలను వినియోగించి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని, పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి యాప్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, గుడ్లు, బియ్యం, రాగిజావ వంటి పోషకాహారం క్రమం తప్పకుండా అందేలా ప్రధానోపాధ్యాయులుపర్యవేక్షించాలనిఆదేశించారు. వంటశాలలు, భోజన పాత్రలు, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొత్త డిజైన్‌తో వంటశాలలను నీట్‌గా నిర్వహించాలని సూచించారు. పాత సామగ్రిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని, వంట సామగ్రి సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, మాట్లాడడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా సర్వే ఆధారంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో విద్యార్థులు చదవగలిగేలా, రాయగలిగేలా, మాట్లాడగలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేయాలని, ఒలింపియాడ్‌లు, పోటీ పరీక్షలు, ఇతర కాంపిటీటివ్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించేలా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన బడ్జెట్ విషయంలో అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పిల్లల కోసం అవసరమైన నిధులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రైవేట్ విద్యార్థులతో పోటీపడి గెలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు ,ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.